నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీలు 8

# డ్రైవర్ల సంక్షేమానికి చరిత్రాత్మక నిర్ణయం



- ఆటో డ్రైవర్ సేవలో పథకం కూటమి ప్రభుత్వానికి సాధ్యం
- 2.90 లక్షల మంది డ్రైవర్ల ఖాతాల్లో రూ.436 కోట్లు
- గత పాలకుల కంటే 50% ఎక్కువ సాయం - డ్రైవర్లకు నిజమైన ఊరట
- రోడ్ల మరమ్మతులు, గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు - డ్రైవర్లకు మరో శుభవార్త
- మాట ఇవ్వకపోయినా మాట నిలబెట్టిన ప్రభుత్వం
- డ్రైవర్ల కుటుంబాల ఆనందం కోసం కూటమి ప్రభుత్వం సంక్షేమ నడక
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'ఆటో డ్రైవర్ల సేవా' పథకం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ జి. లక్ష్మీశా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్ర పాల్గొన్నారు. మిగతా 2లో

## జిల్లాలో 11,316 మంది

# డ్రైవర్లకు లబ్ధి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో 11,316 మంది డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 16.97 కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ 2లో



8 ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రయోజనకరం
8 ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
3 స్వచ్ఛభారత్ సైనికులు పెట్టిన చెట్లను నరికివేస్తున్నారు

## ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు వెన్నుపోటు

వివరాలు 5లో





## ఎన్‌టీఆర్ జిల్లాకు 8 రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాలు

సమష్టి కృషి ఫలితం ఈ స్వచ్ఛతా పురస్కారాల పట్టం

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో...



## నష్టపోయిన ప్రతి రైతుకి పరిహారం అందించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళంలోని వరద పరివాహ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ తదితర ప్రతినిధులతో నష్టపోయిన పంటలను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం పరివాహ ప్రాంతంలో 146 ఎకరాలలో కంద, పసుపు, అరటి, మినుము తదితర పంటలు వరద తాకిడికి నష్టపోయాయని, వారందరికీ నష్టపరిహారం సమానంగా ఇవ్వాలని, నష్టపోయిన రైతులను పూర్తిగా ఆదుకోవాలని, అలాగే ప్రత్యామ్నాయ సలహాలతో పంటలను సూచించాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాకుళం ప్రాంతంలో మినుము పూర్తిగా దెబ్బతిన్న మినుము పంటను ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. తక్షణమే ప్రతి ఒక్క రైతుకు సమానంగా నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కౌవులు రైతులకు, దేవాలయ భూములు చేసే వారికి కూడా అన్యాయం జరుగుతుందని వారిని కూడా ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆయన తోపాటు జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ రాష్ట్ర రైతు సంఘం కౌన్సిల్ మెంబర్ హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ, ఏపీ రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు వేమూరి రత్నగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుంపటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కోడి రాధాకృష్ణ, రాజరత్నం, సిపిఐ సీనియర్ నాయకులు భిక్షం రాజు, వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## తిరుపతి శ్రీనివాసరావుతో సీయోను పాస్టర్ ఫెలోషిప్ సహవాస నాయకులు ఆత్మీయ కలయిక



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం సీయోను పాస్టర్స్ ఫెలోషిప్ సహవాస నాయకులు టీఎస్ఆర్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు తో ఆత్మీయ కలయిక జరిగింది. శనివారం ఉదయం కోడూరు లోని తిరుపతి శ్రీనివాసరావుకి నివాసంలో దైవ సేవకులు కలిసి వారి కోసం ప్రార్థించడం జరిగింది. అంత మాత్రమే కాకుండా అనేకమైనటువంటి సమస్యల గురించి వారితో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల ప్రాంతపు దైవ సేవకులు పాల్గొనడం జరిగింది.

## 498మంది రోగులకు ఉచిత కార్పొరేట్ వైద్యం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో రాష్ట్ర బీజేపీ నాయకుడు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 498మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ సీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆదివారం విజయవాడ కామినేని హాస్పటల్, విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, గుడివాడ హోమియో డాక్టర్ భవాని, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

## భూసమేత వెంకటేశ్వరుడ్ని భక్తిప్రపత్తులతో దర్శించుకున్న భక్తజనం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** డోకిపర్రు భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# డ్రైవర్ల సంక్షేమానికి చరిత్రాత్మక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న మరో కీలక నిర్ణయం చరిత్రాత్మకమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం ఇప్పుడు డ్రైవర్ల కోసం 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని ప్రవేశపెట్టడం నిజంగా అభినందనీయమని ఆయన తెలిపారు. పథకం ప్రారంభం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ.436 కోట్ల నిధులను నేరుగా ఖాతాల్లో జమ చేయడం వల్ల డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థికంగా నిజమైన ఊరటను కలిగించే కార్యక్రమం. గతంలో ఆటో డ్రైవర్లకు కేవలం సంవత్సరానికి రూ.10 వేలే ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు గత పాలకుల కంటే 50% ఎక్కువగా అంటే రూ.15 వేలు ఇస్తోంది. అంతేకాదు, లబ్ధిదారుల సంఖ్య కూడా 30 వేల మందికి పైగా పెంచారు. ఇది మాట ఇచ్చి చేసే పథకం కాదు – మాట ఇవ్వకపోయినా డ్రైవర్ల కష్టాలు గుర్తించి చేస్తున్న సాయం." అని ఎంపీ తెలిపారు. ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, శ్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మందికి ఈ పథకం లబ్ధి చేకూరనుంది. ఇది నిజంగా గొప్ప విషయం. అంతేకాదు, డ్రైవర్ల సమస్యలను గమనించి ప్రభుత్వం పెద్దఎత్తున రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి సాఫీగా ప్రయాణం జరిగేలా చేసింది. గతంలో గుంతల రోడ్లతో ఆటోలు, వాహనాలు తీవ్రంగా దెబ్బతిని, రిపేర్ల ఖర్చు భరించలేని పరిస్థితి. కానీ ఇప్పుడు ఆ సమస్యల నుంచి బయటపడ్డారు. అంతేకాదు, గతంలో వాహనదారులపై వేసిన రూ.20 వేల గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3 వేలకు తగ్గించడం కూడా డ్రైవర్లకు పెద్ద ఉపశమనం." అని ఎంపీ వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం అందేలా ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ వ్యవస్థను కూడా రూపొందించింది. వాట్సాప్ ఆధారంగా ఫిర్యాదులు స్వీకరించే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉంటే సరిపోతుంది. ఎవరూ నష్టపోకుండా అందరికీ పథకం చేరేలా సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు." అని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. డ్రైవర్ల సంక్షేమం కోసం ఇంత పెద్ద స్థాయిలో నిధులు కేటాయించి, అదనంగా లబ్ధిదారుల సంఖ్యను పెంచి సాయం అందించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ సమర్థవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో 11,316 మంది డ్రైవర్లకు లబ్ధి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. శనివారం ఉదయం నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 11,316 మంది లబ్ధిదారులకు 16 కోట్ల 97 లక్షల 40వేల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.ఆటో డ్రైవర్లు ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. మహిళలకు శ్రీ శక్తి పథకం కింద బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించినప్పుడు ఆటో డ్రైవర్లలో ఆందోళన మొదలైందన్నారు.ఇదివరకు గ్రామీణ ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్నా, ఏ కార్యక్రమానికి వెళ్లాలన్న, టౌన్ లోకి రావాలన్న ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూడకుండా ఆటోల్లో తిరిగేవారన్నారు. ఆ విధంగా వస్తున్న ఆదాయం తగ్గిపోతుందని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందారన్నారు. ఉచిత బస్సు పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పుడు డ్రైవర్లు పడే ఇబ్బందులను తప్పకుండా ఆలోచిస్తామని, ఆదుకుంటామని చెప్పారన్నారు. అందుకు అనుగుణంగానే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3 లక్షల మంది ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున 436 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తుందన్నారు.

తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంటిలో చదువుకునే వారందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే మిన్నగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం విజయవంతం అయిందన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ 12 నుంచి తొమ్మిది శాతం వరకు తగ్గించి పేద ప్రజలకు వస్తువులను అందుబాటులోకి తెచ్చిందన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ వెంకటస్వామి ఆటో డ్రైవర్ల సమక్షంలో తన పుట్టినరోజును జరుపుకొని కేకును కట్ చేసి అందరికీ పంచారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి నిత్యానందం, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ లంకె వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ వెంకటస్వామి, స్థానిక నాయకులు మాదివాడ రాము, సుబ్రహ్మణ్యం, గడ్డం రాజు, పలువురు, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ జిల్లాకు 8 రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాలు

**ఎన్‌టీఆర్ జిల్లా, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ :** పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు పట్టం కడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర పురస్కారాలు–2025లో ఎన్‌టీఆర్ జిల్లాకు ఎనిమిది రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని, సమష్టి కృషి ఫలితమే ఈ స్వచ్ఛ విజయానికి కారణమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డుల తరహాలో రాష్ట్ర స్థాయిలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర అవార్డులను ప్రకటించిందని.. ఇందులో ఎనిమిది రాష్ట్రస్థాయి పురస్కారాలకు జిల్లా ఎంపిక కావడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఈ నెల 6వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి విజేతలకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. 69 రాష్ట్రస్థాయి పురస్కారాల్లో ఎనిమిది పురస్కారాలు ఎన్‌టీఆర్ జిల్లాకు రావడానికి సరైన స్వచ్ఛతా ప్రణాళికల అమలు కారణమని పేర్కొన్నారు. ప్రత్యేక కేటగిరీ అవార్డులు (స్వచ్ఛ్ సర్వేక్షణ్)లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ విజేతగా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ కాలనీల విభాగంలో విజయవాడలోని కేపీ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛ ఆసుపత్రుల విభాగంలో విజయవాడ హెచ్‌బీ కాలనీ యూపీహెచ్‌సీ, అనిగండ్లపాడు జీవీడీ – ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఎంపికయ్యాయన్నారు. స్వచ్ఛ అంగన్వాడీలు విభాగంలో కేదారేశ్వరపేట – 3 అంగన్వాడీ కేంద్రం, స్వచ్ఛ బస్ స్టేషన్ల విభాగంలో విజయవాడ బస్ స్టేషన్, స్వచ్ఛ పాఠశాలల కేటగిరీలో విజయవాడ కృష్ణలంకలోని వీఎంఆర్ఆర్ (జి) మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్,



స్వచ్ఛతా ఎన్‌జీవోలు కేటగిరీలో రైజ్ సంస్థ ఎంపికైనట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

**స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిగా..**

స్వచ్ఛాంధ్ర పురస్కారాల్లో ఎన్‌టీఆర్ జిల్లాకు జిల్లాస్థాయిలో వివిధ కేటగిరీల్లో 50 పురస్కారాలు లభించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయని.. ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపైనా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జిల్లా పంచాయతీ కార్యాలయం, మునిసిపల్ విభాగాలు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నాయని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణలోనూ ముందంజలో ఉంటున్నాయన్నారు. బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, 'రెడ్యూస్ – రీయూజ్ – రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) వంటి విషయాల్లో విస్తృత ప్రజా భాగస్వామ్యంతో జిల్లా స్వచ్ఛమైన విజయాలు సాధిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకునేందుకు కృషిచేస్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.



## రాయనపాడులో ఆటోడ్రైవర్లకు సేవలో..

**జి కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని రాయనపాడు గ్రామంలో ఆటోడ్రైవర్లకు సేవలో అనే పథకాన్ని అమలు చేయడాన్ని హర్షిస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి ఏ.ఎం.సి చైర్మన్ నర్రా వాసు, నూతలపాటి నారద, మహత్మా ఆటో స్టాండ్ అధ్యక్షుడు కాటంనేని పూర్ణ, వేముల రమేష్, శీలంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిస్ బ్యాంక్ 'ఈవాల్వ్' పదో ఎడిషన్ ఎంఎస్ఎంఇలకు కొత్త దిశ




**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఇల (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) పాత్ర ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఈ రంగం మాత్రమే లక్షల మందికి ఉపాధిని కల్పిస్తూ, దేశ వృద్ధిరేటులో ప్రధాన శక్తిగా నిలుస్తోంది. అయితే వీరి ఎదుగుదల కోసం సరైన మార్గదర్శకత్వం, సాంకేతిక పరిజ్ఞానం, నిధుల ప్రాప్తి, వ్యాపార నెట్వర్కులు అత్యవసరం. ఈ నేపథ్యంలో ప్రైవేట్ రంగంలోని ప్రముఖ యాక్సిస్ బ్యాంక్ ప్రత్యేకంగా రూపొందించిన ప్రతిష్ఠాత్మక వేదిక 'ఈవాల్వ్' పదో ఎడిషన్‌ను విజయవాడలో విజయవంతంగా నిర్వహించింది. 'ఎంఎస్ఎంఇలు 10 ట్రిలియన్ ఎకానమీకి ఇంధనం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ నాయకులు, పాలసీ నిపుణులు, వ్యాపారవేత్తలు ఒక వేదికపై సమావేశమయ్యారు. భారత దేశం ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఎంఎస్ఎంఇలు ఎదుర్కొంటున్న సవాళ్లు ఉదాహరణకు నిధుల కొరత, టెక్నాలజీ లోటు, మార్కెట్ పోటీ అలాగే అవకాశాలు డిజిటల్ ప్లాట్‌ఫాంల ద్వారా విస్తరణ, ఎగుమతి రంగంలో అవకాశాలు, గ్లోబల్ సరఫరా శృంఖలలో స్థానం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ వేదిక ద్వారా జ్ఞానం, వ్యాపార నెట్వర్కులు, వృద్ధి సాధనాలు అందించడమే లక్ష్యమని యాక్సిస్ బ్యాంక్ తెలిపింది. వ్యాపారవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలకు నిపుణులు పరిష్కార మార్గాలను సూచించారు. ప్రత్యేకించి డిజిటల్ ఫైనాన్స్, నూతన ఆవిష్కరణలు, గ్లోబల్ మార్కెట్లో పోటీతత్వం పెంపు వంటి అంశాలపై దృష్టి సారించారు.

ఈ సమావేశంలో 150కి పైగా ఎంఎస్ఎంఇ ప్రమోటర్లు, మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు. వారు తమ అనుభవాలు, విజయాలు, సవాళ్లను పంచుకున్నారు. చిన్న స్థాయి వ్యాపారాల నుండి మధ్య తరహా పరిశ్రమల వరకు అందరికీ ఈ వేదిక కొత్త దిశను చూపించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఇల అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి పునాది అని యాక్సిస్ బ్యాంక్ స్పష్టం చేసింది. ఎంఎస్ఎంఇలు బలపడితేనే భారత్ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోగలదని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే ఈవాల్వ్ వేదికను ప్రతి ఏడాది మరింత బలంగా నిర్వహిస్తూ, కొత్త ఆలోచనలు, వ్యాపార మిత్రతలు, పెట్టుబడి అవకాశాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. మొత్తం మీద, విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమం ఎంఎస్ఎంఇలకు ప్రేరణనిచ్చే వేదికగా, భవిష్యత్తు వ్యూహాలను ఆవిష్కరించే వేదికగా నిలిచింది.

# పారిశుధ్య నిర్వహణలో నిరంతరం పర్యవేక్షిస్తుండాలి





**విజయవాడ కార్పొరేషన్, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం, పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, భగత్ సింగ్ నగర్ రోడ్డు, జివిస్ రాజు రోడ్డు, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్, దాబాకోట్లు సెంటర్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి సమస్యలు తెరత్తకుండా చూసుకోవాలని అన్నారు. సైడ్ డ్రైనలలో వ్యర్థాలు పేరుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపైన ఉంచకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.

# స్వచ్ఛభారత్ సైనికులు పెట్టిన చెట్లను నరికివేస్తున్నారు

## పట్టించుకోని అధికారులు





**నాగాయలంక అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామపంచాయితీ ఆవరణలో గత పది సంవత్సరాల క్రితం ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో మండల అధికారుల అండదండలతో గ్రామ పెద్దల సంపూర్ణ మద్దతుతో పారిశుధ్య కార్మికుల పనితనంతో చేయి చేయి కలిపి స్వచ్ఛ భారత్ సైనికుల ఉరిమే ఉత్సాహముతో చెత్తను తొలగించారు. స్వచ్ఛ సుందరీకరణకు గ్రామస్తులు అందరూ సహకరించారు పంచాయితీ విధులలో ఉదయాన్నే స్వచ్ఛ అధికారులు పరమానందంతో గ్రామస్తులతో నిండిన నూతన ఉత్సాహంతో అనుకున్న గ్రామాలు వార్డులు తిరుగుతూ పరిశుభ్రం చేస్తూ స్వచ్ఛ సేవకులుగా పేరుగడించారు. ప్రభుత్వము మారిన పిదప స్వచ్ఛ సేవకులు కొంతమంది వారి వారి అవసరాల నిమిత్తము వేరు పడిపోయి స్వచ్ఛత సేవా కార్యక్రమాలు నిలిపివేశారు. ఆ తరువాత క్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన స్వచ్ఛత సేవా కార్యక్రమాలు చేయుటకు నూతన అధ్యక్షుడిగా సింహాద్రి కృష్ణ ప్రసాద్ ఎంపిక కాబడినారు కొన్ని రోజులు పాత స్వచ్ఛ సైనికులు ఒత్తిడి మేరకు తలశిల రాము(వాచి షాపు) ఆదాం పట్టుదలతో ఒత్తిడి మేరకు కార్యక్రమాలు కొన్ని రోజులు బాగుగా జరిగాయి. కానీ కొంతమంది వ్యక్తులు వారి వృత్తి రీత్యా ఆరోగ్య రీత్యా వేరు వేరు నివాసాలకు వెళ్ళుట చేత కార్యక్రమాలకు హాజరు కాలేకపోతిరి నూతన అధ్యక్షుడు పట్టించుకోనక పోవుట చేత స్వచ్ఛ భారత్ సేవాకార్యక్రమాలు నిలిపివేశారు. గడిచిన మూడు నాలుగు సంవత్సరముల నుండి స్వచ్ఛ భారత్ సైనికులు స్వచ్ఛ భారత్ సేవా కార్యక్రమాలు నిర్వహించ బడుటలేదు కానీ స్వచ్ఛ సైనికులుగా పేరుగాంచిన ఆదాం ఒక్కరు మాత్రం ప్రతినిత్యం జీవించి ఉన్నంత కాలము ఇసుల చీపిరి చేతబట్టి ఎక్కడో ఒకచోట పరిసరాలను పరిశుభ్రంగా చేసేవారు. ఏ ఒక్క స్వచ్ఛ సైనికులు ఆదాంకి సహకరించేవారు కాదు గత ప్రభుత్వంలో స్వచ్ఛ భారత్ సేవకులు కార్యక్రమాలు ఆపిన పిదప స్వచ్ఛ భారత్ ఆఫీసు క్రింద తీసుకున్న భవనం (అత్యవసర సమయాలలో వైద్యులు ఇంజక్షన్లు చేయుగది) నాగాయలంక పాత గవర్నమెంట్ హాస్పటల్ భవనం ఇప్పటివరకు ఖాళీ చేయరు ద్వారాలు తెరవరు దాతల ఆశయాలు మేరకు హాస్పిటల్ భవనం అన్యాక్రాంతమైంది. భవనం యొక్క తలుపులు గత కొన్ని సంవత్సరములుగా మూసివేసి ఉన్న.. దీనిపైన గ్రామపంచాయితీ అధికారులు పత్రికలలో ప్రచురించిన ఎటువంటి శ్రద్ధ కనపడచలేదు. చర్య తీసుకున్న దాఖలు లేవు.. నేడు నాగాయలంక గ్రామపంచాయితీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు చేత కొన్ని ఫోటోలు తీయించుకొని గతంలో నాటిన వృక్షాలు, చెత్త తొలగింపు పైన తీసిన ఫోటోలను తీసుకొని పై అధికారులకు తెలియపరచి స్వచ్ఛ భారత సేవకులుగా ఉత్తమ గ్రామ పంచాయితిగా గుర్తింపు నివ్వమని, నాగాయలంక గ్రామ పంచాయితి అధికారుల ద్వారా తెలియ జేయు చున్నారు. దివ్య సేమ ప్రాంత ప్రజలలో అపరిశుభ్ర వాతావరణంలో నదీ జలాలు కలుషితం తాగుతున్న పట్టించుకోని గ్రామపంచాయితీ అధికారులు తీరుపై అసహనం వ్యక్తపరుస్తూ స్వచ్ఛ భారత్ కింద గతంలో పెట్టినటువంటి వృక్షాలను నరికి వేయు వ్యక్తులపైన తొలగించిన వృక్షుల పైన తగిన చర్యలు తీసుకొని స్వచ్ఛ భారత్ ఆశయాలను పర్యావరణాన్ని కలుషితము చేయు వ్యక్తులపైన చర్యలు తీసుకొని నాగాయలంక గ్రామ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.



## విపత్తు ఉపశమనం, సంరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సామ్‌సంగ్ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇటీవలి వరదల వల్ల ప్రభావితమైన కష్టమర్లు, కమ్యూనిటీలకు సకాలంలో సహాయం అందించడానికి సామ్‌సంగ్ పంజాబ్‌లో తన ప్రత్యేక విపత్తు ఉపశమనం, సంరక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించింది. ప్రాథమిక ఉపకరణాలు, అత్యవసర కిట్లతో కూడిన సంరక్షణ శిబిరాల ద్వారా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో అవసరమైన గృహ సేవలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని జాగ్రత్తగా రూపొందించారు. శ్రీనగర్‌లోని వ్యాలీ ఆఫ్ హోప్ (2014) నుండి కేర్ ఫర్ కేరళ (2018), కేర్ ఫర్ మహారాష్ట్ర (2019) వరకు గత కొన్నేళ్లుగా వివిధ కార్యక్రమాల ద్వారా క్లిష్ట సమయాల్లో ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సామ్‌సంగ్ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమాలు వేలాది మందికి ప్రాథమిక సౌకర్యాలను పొందడంలో, వారి జీవితాలను పునర్నిర్మించడంలో, సవాలుతో కూడిన పరిస్థితులలో ఆశను కనుగొనడంలో సహాయపడ్డాయి. సామ్‌సంగ్ ఇప్పటికే తన కాంటాక్ట్ సెంటర్లు, సర్వీస్ సెంటర్ల ద్వారా సహాయం కోసం అభ్యర్థనలను స్వీకరించడం ప్రారంభించింది.

## పులిగడ్డలో విషాదం వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ పల్లెపాలెం గ్రామానికి చెందిన సింగోతు నాగూర్ (60) శుక్రవారం వేట నిమిత్తం కాలువ దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తు జారి కాలువలో పడిపోవడంతో మృతి చెందారు. గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు ఈ అవనిగడ్డ ఎస్ఐ కె. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 23మంది లబ్ధిదారులకు రూ. 21,90,737 సహాయం చెక్కులు అందచేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికి 627మంది పేదలకు 4,89,34,363లు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించినట్లు వివరించారు. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం పేదలు చేసే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫిల్టర్ బెడ్లు నిర్మాణానికి భూమి పూజ



**నాగాయలంక మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఒక్కపట్ల వారి పాలెం గ్రామంలో ఓ ఎన్ జి సి వారి లక్ష 80 వేల రూపాయల సిఎస్ఆర్ ఫండ్స్‌తో నిర్మించనున్న మైక్రో ఫిల్టర్ బెడ్ లకు భూమి పూజ కార్యక్రమం అవనిగడ్డ శాసన సభ్యులు మండల ప్రసాద్ మంత్రోచ్ఛారణల మధ్య ఫిల్టర్ బెడ్స్ నిర్మాణానికు భూమి పూజ కార్యక్రమం చేసినారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబటి శ్యాం ప్రసాద్ తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు అంబటి శ్రీహరి ప్రసాద్ ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు టీ.కొత్తపాలెం మాజీ సర్పంచ్ మెండు. లక్ష్మణరావు అన్నపురెడ్డి వెంకటస్వామి డాక్టర్ అంబటి గిరి ప్రసాద్ ఓ ఎన్ జి సి, అధికారులు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో స్థానిక సచివాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గోపు సత్యనారాయణ జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడు మనకు బోధించిన శాంతి,సత్యం, అహింసా మార్గాలు ఎప్పటికీ అనుసరణీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన త్యాగం,అహింసాయుత పోరాట స్ఫూర్తి భావి తరాలకు ఆదర్శనీయమన్నారు. నిరాబంబరతకు నిలువెత్తు రూపమైన మహాత్మా గాంధీ అనేది కేవలం ఒక వ్యక్తి పేరు కాదు, ఒక సాత్విక జీవన విధానమన్నారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, అసత్యాన్ని తిరస్కరించే నిజాయితీ, స్వేఛ్ఛ, సమానత్వం లాంటి గాంధీజీ ఆశయాలను సాకారం చేసే దిశగా కృషి చేయడమే పూజ్య బాపూజీకి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీహరి, పీతరాము,బొమ్మిడి ఏడుకొండలు, బొలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, కొక్కిలిగడ్డ ప్రభుదాసు, బోట్ల రాజేష్,, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సీ నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ను కృష్ణాజిల్లా అధ్యక్షుడు కర్ర సునీల్ కుమార్ పెర్మనెంట్ లో కదలతి మెంబర్ వేము కోటేశ్వరావు, మత్తె, నాగరాజు వంపుగడవల చౌదరి, బొమ్మిడి విజయ్ రవీంద్ర,ఎస్సీ నాయకులు వివిధ సంఘ నాయకులు కలిసి సన్మానం చేశారు.

## మచిలీపట్నంలో పర్యటించిన రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ శనివారం కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో అధికారికంగా పర్యటించారు. వారు నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ఎస్.సి. కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విచారించారు. అనంతరం కలెక్టరేట్లోని ఎస్.సి. సేవా సహకార సంస్థ కార్యాలయాన్ని సందర్శించి సంస్థ సిబ్బందితో సమావేశమై జిల్లాలో నడుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి వసూళ్లు, వాణిజ్య సముదాయాలు, భూమి కొనుగోలు పథకం తదితర పథకాల కార్యకలాపాలు, పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట మాల సంక్షేమ సంస్థ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ ఈవో సెల్వి, వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సంతోషిమాతగా దుర్గాదేవి

**మొవ్వ మేజర్ న్యూస్ :** కూచిపూడి అగ్రహారం పసుమర్తి వారి బజారులో ఏలేశ్వరపు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు సందర్భంగా 14వ రోజు అయిన శనివారం సంతోషిమాతగా దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. పసుమర్తి నాగమణి భవానీ దీక్షలో అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆదర్శవంతమైన రెడ్‌క్రాస్ సొసైటీగా నిలిపేందుకు కృషి చేస్తాం

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశంలోనే ఆదర్శవంతమైన కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశపు మందిరములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణాజిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన మేనేజ్మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యమ కార్యకర్త డాక్టర్ దాసరి రామకృష్ణ ప్రసాద్‌ను జిల్లా కమిటీ చైర్మన్ గా, సిర్విశెట్టి భాస్కర్‌ను వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎలాంటి స్వార్థం లేకుండా సేవా దృక్పథంతో అంకితమైన సేవలను అందిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. 1859లో యుద్ధంలో గాయపడిన సైనికుల పరిస్థితిని చూసి చలించిపోయిన స్విస్ వ్యాపారవేత్త జీన్ హెన్రీ డ్యునంట్, మానవతా సేవకు రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. 1901లో ఆ సంస్థకు తొలి నోబెల్ శాంతి బహుమతి వచ్చిందన్న సంఘటనను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం దాదాపు 170 సంవత్సరాల చరిత్ర కలిగిన రెడ్ క్రాస్ సొసైటీ, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలోనూ తన విస్తరించి సేవలను అందిస్తోందని కొనియాడారు. భారతదేశంలో 1920వ సంవత్సరంలో పార్లమెంట్ చట్టం ద్వారా సంస్థను ఏర్పాటు చేశారని, దీనికి జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్రస్థాయిలో గవర్నర్, జిల్లాస్థాయిలో కలెక్టర్లు అధ్యక్షులుగా ఉంటారని అన్నారు. విద్య, వైద్యం, జీవనోపాదులు కల్పన రంగాలలో కూడా రెడ్ క్రాస్ సంస్థ తన సేవలను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. సంస్థకు విరాళాలు అందించడంలో కూడా దాతలు వెనుకాడకుండా ముందుకు వస్తున్నారంటే అది కేవలం సంస్థకు ఉన్న విశ్వసనీయతని అన్నారు. కృష్ణాజిల్లా శాఖ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థను దేశంలోని ఆదర్శవంతమైన సంస్థగా నిలిపేందుకు కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ అబ్జర్వర్ రామచంద్ర రాజు ప్రసంగించి రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, సంస్థ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, రెడ్ క్రాస్ ప్యాట్రన్, వైఎస్ ప్యాట్రన్, జీవిత సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి నివాళులర్పిస్తున్నవి కొత్తపాలెం గ్రామస్తులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు భాష అభివృద్ధి ప్రదాత, ఉమ్మడి రాష్ట్ర మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం స్థానిక వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, వీ.కొత్తపాలెం పీఏసీఎస్ చైర్మన్ రేపల్లె పిచ్చేశ్వరరావు, నీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్రరావు, యలవర్తి వెంకటేశ్వరరావు, భూపతి అశోక్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. దివిసీమ సమగ్ర ప్రగతికి కృష్ణారావు చేసిన సేవలు స్మరించుకున్నారు. కృష్ణారావు స్మృతిలో జోహార్లు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, యలవర్తి చిన్నా, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ప్రముఖ న్యాయవాదులు రామిశెట్టి వేణుగోపాలరావు, బొప్పన సుబ్రహ్మణ్యం, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ కృష్ణకుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో...



**నాగాయలంక అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో షిరిడి సాయిబాబా దేవస్థానం వద్దగల స్వర్గీయ మండలి వెంకట కృష్ణ రావు విగ్రహానికి శత జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించినారు. కార్యక్రమానికి టీ.కొ త్తపాలెం మాజీ ప్రెసిడెంట్ మెండు లక్ష్మణరావు నాగాయ లంక ఉపసర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు ఉమ్మడి కృష్ణ సెంట్రల్ జోన్ సభ్యులు బండ్రెడ్డి వీర నాగ మల్లికార్జున్ గుడివాడ శివ రావు బర్రంకుల పి ఎ సి ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస రావు బిజెపి సీనియర్ నాయకులు చన్నగిరి లతా మోహన్ బిజెపి మండల అధ్యక్షుడు గుడివాక శివాజీ ఏఎంసీ సభ్యులు ఉప్పల ప్రసాద్ రేమాల బాబురావు చందన సుబ్బారావు సజ్జా నాగేశ్వరరావు తలశిల శివరామకృష్ణ, శివశంకర్ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు రేమాల వారి పాలెం ఉపసర్పంచ్ పేర్ల. భీమేశ్వరరావు షేక్ జానీ తోట రత్నారావు తోట కొండలు తానంకి. చంటి,తలశిల.రామకృష్ణ (చౌదరి మాస్టర్) తలశిల స్వర్ణలత,కర్రి కృష్ణమూర్తి కూటమి నాయకులు మండలి అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## వీ.కొత్తపాలెం గ్రామ కూటమి నాయకుల ఘన నివాళి



**కోడూరు మేజర్ న్యూస్ :** తెలుగు భాష అభివృద్ధి ప్రదాత, ఉమ్మడి రాష్ట్ర మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అవనిగడ్డలోని ఎంవీకే వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, వీ.కొత్తపాలెం పీఏసీఎస్ చైర్మన్ రేపల్లె పిచ్చేశ్వరరావు, నీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్రరావు, యలవర్తి వెంకటేశ్వరరావు, భూపతి అశోక్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. దివిసీమ సమగ్ర ప్రగతికి కృష్ణారావు చేసిన సేవలు స్మరించుకున్నారు. కృష్ణారావు స్మృతిలో జోహార్లు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, యలవర్తి చిన్నా, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ప్రముఖ న్యాయవాదులు రామిశెట్టి వేణుగోపాలరావు, బొప్పన సుబ్రహ్మణ్యం, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు ఘంటసాల రాజమోహనరావు, సిద్ధినేని అశోక్ నాయుడు, మొగల్ మురాద్, బాలు శ్రీనివాస్, విశ్వనాథపల్లి పాప, మత్తి శివ పార్వతి, లుక్కా శ్రీనివాసరావు, యాసం శ్రీరాములు కంచర్ల ఆనంద్, గుగ్గిలం శ్యాం కుమార్, కొండవీటి పాండురంగారావు, వీ.కొత్తపాలెం కూటమి నాయకులు కర్రా సుబ్బారావు, సనకా వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీకాంత్, కోన వసంతరావు, భూపతి వేణుగోపాలస్వామి, రేపల్లె వీరాంజనేయులు, సూరి, మునేశ్వరరావు, గళ్ళ శీను, వీర రాఘవయ్య, ఎలవర్తి అప్పారావు, మింగి శివయ్య, కోన రమేష్, బాసు సుబ్బారామయ్య, రేపల్లె శ్రీను, పట్టంశెట్టి నాగరాజు, రేపల్లె పోతరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు వెన్నుపోటు

**ఇది డ్రైవర్ల సేవ కాదు... డ్రైవర్లకు దగా**

**లారీ, టిప్పర్ డ్రైవర్లకు కూటమి సర్కార్ మొండిచేయి**

**ఆనాడు 13 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారన్న నారా లోకేష్**

**నేడు కేవలం 2.90 లక్షల మందికే సాయంను ఎలా పరిమితం చేశారు?**

**డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు ఏమయ్యిందీ?**

**వాహన కొనుగోలు రుణాలకు 5 శాతానికి పైబడిన వడ్డీ సబ్సిడీ ఏదీ?**

**చలానాల భారం తగ్గిస్తానన్న హామీ ఎందుకు నిలబెట్టుకోలేదు?**

**కూటమి మేనిఫేస్టోలో చెప్పిన హామీల అమలు ఏదీ?**

**సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని)**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, వారికి నేడు పండుగ కాదు. దండుగ రోజుగా గుర్తుండేలా చేశారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. మచిలీపట్నం క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ,కూటమి పార్టీలు ఎన్నికల ముందు డ్రైవర్ల కోసం మేనిఫేస్టోలో ప్రకటించిన దానికి,నేడు చేస్తున్న దానికి ఏమాత్రమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో అర్హులైన లక్షలాది మంది ఆటోడ్రైవర్లు, లారీ,టిప్పర్ డ్రైవర్లకు ఈ ప్రభుత్వం వంచన మిగిల్చిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో అయిదేళ్ళపాటు మేనిఫేస్టోలో చెప్పినట్లుగా వాహనమిత్ర ద్వారా అర్హులైన ప్రతి ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సీఎంగా వైయస్ జగన్ అండగా నిలిచారని గుర్తు చేశారు.నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని దుస్థితిలోనూ, తమ గొప్పతనంను సిగ్గులేకుండా చంద్రబాబు చాటుకుంటున్నారని దుయ్యబట్టారు.

చంద్రబాబు, పవన్, లోకేష్‌లు మూడు ఖాకీచొక్కాలు వేసి ఆటో డ్రైవర్ల సేవలో అనే పేరుతో ఈ రోజు ఓ భారీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీలో ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి స్త్రీకి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అంటూ ఎన్నికలకు ముందు ఇదే కూటమి పార్టీలు ప్రచారం చేశాయి. మహిళలు స్వేచ్ఛగా ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చంటూ సాక్షాత్తు చంద్రబాబు ఊదరగొట్టారు. ఎన్నికలు అయిపోయి ఏడాదైనా, కూటమి అధికారంలోకి వచ్చినా కూడా ఉచిత బస్సు ఊసే ఎత్తలేదు. దీనిపై వైయస్ఆర్‌సీపీ పలుసార్లు కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. రాష్ట్రంలోని మహిళాలోకం నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో చివరికి రెండు నెలల కిందట ఉచిత బస్సు ప్రయాణానికి అనేక ఆంక్షలతో అనుమతులు ఇచ్చారు. బస్సుల సంఖ్య, సర్వీసుల సంఖ్య తగ్గించేసి, లాంగ్ రూట్‌లో ఎక్కువగా తిరిగే బస్సులను కేటగిరిలోంచి తీసేసి, పరిమితంగా మాత్రమే ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతులు ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోడ్రైవర్లు బేరాలు లేక ఆందోళనకు దిగారు. ప్రభుత్వం తమ పొట్టకొట్టిందంటూ నిరసన కార్యక్రమాలు చేశారు. వారి ఆందోళనను చూసి కంగారుపడ్డ కూటమి సర్కార్ ఈ రోజు 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్రంలో 2,90,669 మంది ఆటోడ్రైవర్లకు రూ.436 కోట్లు డబ్బులు వేశామని, ఇటువంటి కార్యక్రమం ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని, తానే ఈ సాయాన్ని తొలిసారిగా అందచేస్తున్నట్లుగా చంద్రబాబు ప్రకటించుకున్నారు. చంద్రబాబు చెప్పుకుంటున్న గొప్పలను చూసి ఆటోడ్రైవర్లే అవాక్కయ్యారు. ఆటోస్టాండ్‌ల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు, తాను పెట్టబోయే యాప్ ద్వారా ఇంటి నుంచే బేరాలను అందుకోవచ్చుని, రాష్ట్ర వ్యాప్తంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, బేరాలు వచ్చేలా చేస్తానంటూ ఆటోడ్రైవర్లను ఊహాలోకంలో విహరింపచేశారు.

**అయిదేళ్ళు ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర అందించాం**

వైయస్ జగన్ 2017లో మచిలీపట్నంకు పాదయాత్ర సందర్భంగా వచ్చినప్పుడు స్థానిక ఆటోడ్రైవర్లు ఆయనను కలిశారు. చంద్రబాబు ప్రభుత్వంలో తాము పడుతున్న కష్టాలను గురించి వివరించారు. సొంత ఆటోతో ఉపాధి పొందుతున్న తమకు ఆర్థికంగా చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి కష్టాలను విన్న వైయస్ జగన్ తరువాత ఏలూరులో జరిగిన బహిరంగసభలో సొంత ఆటోతో ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తొలి ఏడాది రూ.10 వేలు ఇస్తామని ప్రకటించాం. ఆ మేరకు మాట నిలబెట్టుకున్నాం. ఇందుకు సంబంధించి మా పార్టీ మేనిఫేస్టోను కూడా చూపిస్తున్నాం.

**కూటమి మేనిఫేస్టోను డ్రైవర్లకు చూపించగలరా?**

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్ళలో గత ప్రభుత్వం కన్నా అదనంగా చంద్రబాబు ఇచ్చింది 15వేల మందికి మాత్రమే. ఎన్నికలకు ముందు మేనిఫేస్టోలో ఆటో డ్రైవర్లకు సాధికారిత సంస్థ ఏర్పాటు, ప్రమాదబీమా, హెల్త్ ఇన్సూరెన్స్, డ్రైవర్ల పిల్లకు విద్యారుణాలు, వాహన కొనుగోలుకు అయిదుశాతం వడ్డీ సబ్సిడీతో ప్రభుత్వపరంగా రుణాలు ఇస్తామని అన్నారు. బ్యాడ్జ్ కలిగిన ఆటోడ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ లైసెన్స్ కలిగిన లారీ, టిప్పర్ డ్రైవర్లు ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారు. టీడీపీ మేనిఫేస్టోను కూడా ప్రజలు చూసేందుకు గానూ ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాం. లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఆ రోజు చెప్పినట్లుగా ఆ మొత్తాలను ఇచ్చారా? చలానాలు ఉంటే ఆ ఆటోకు సంబంధించిన డ్రైవర్‌కు డబ్బులు వేయలేదు. పెళ్ళైన ఆటోడ్రైవర్ కుటుంబసభ్యుల పేరుతో ఆటో ఉన్నా డబ్బు వేసేందుకు నిరాకరించారు. ఇదేనా ఆటోడ్రైవర్లకు ఈ ప్రభుత్వం చేస్తున్న మేలు?

**లోకేష్ ఆనాడు మాట్లాడినది మరిచిపోయారా?**

యువగళం పాదయాత్ర సందర్భంగా ఆనాడు నారా లోకేష్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో 13 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఉంటే, కేవలం పదిశాతం మందికి మాత్రమే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం వాహనమిత్ర ఇస్తోందంటూ' ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వారికి ఏడాదికి పదివేలు ఇస్తూ, పన్నులు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ఆ డబ్బును కొట్టేస్తోందని' అన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆటోడ్రైవర్ల సంక్షేమం కోసం బోర్డ్ ఏర్పాటు చేసి ప్రమాదబీమా, ఆరోగ్య బీమా, ఆటో బీమాలను అతి తక్కువ ధరకే అందిస్తామని, సబ్సిడీపై ఎలక్ట్రిక్ ఆటోలు, స్టాండ్‌లలో తాగునీరు, టాయిలెట్లు, ఆటో స్టాండ్‌లలో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తామంటూ హామీలు ఇచ్చారు. ఇందుకు సంబంధించి 2023లో లోకేష్ మాట్లాడిన దానిపై పత్రికల్లో వచ్చిన వార్తాకథనాలను కూడా అందరికీ తెలిసేలా ప్రదర్శిస్తున్నాం. లోకేష్ చెప్పిన లెక్కల ప్రకారం చూసినా రెండేళ్ళ కిందటే 13 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే, ఇప్పటికి వారి సంఖ్య కనీసం 15 లక్షల వరకు అయినా పెరిగి ఉంటుంది. ఈ లెక్కల ఎన్ని లక్షల మందికి రూ.15 వేల చొప్పున వేయాలి? ఎలా కేవలం 2.90 లక్షల మందికే ఇస్తున్నారు? దీనికి సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం చేసింది డ్రైవర్ల సేవ కాదు... డ్రైవర్లను దగా చేయడం. ఆటోడ్రైవర్లను మోసం చేసిన రోజు ఇది. సమాజంలో కడుపేదలుగా ఉండి, రెక్కలు ముక్కలు చేసుకునే వారిని మోసం చేశారు. ఆటోడ్రైవర్లకు పండుగ కాదు, దండుగ రోజు. చంద్రబాబు, పవన్, లోకేష్‌లు చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు పదిహేను లక్షల మంది వరకు ఉన్న డ్రైవర్లకు రూ.15 వేలు ఎప్పుడు వేస్తారు? ఈ రోజు ఆటోల్లో తిరిగిన చంద్రబాబు, పవన్, లోకేష్‌లు అదే ఆటోల్లో కృష్ణాజిల్లా పరిధిలోని ఏ ఊరికి వస్తారో చెప్పాలి? ఈ గోతుల రోడ్లలో వారు గమ్యం చేరేలోపు ఆసుపత్రిలో చేరక తప్పదు. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, ఈనాడు కిరణ్‌లు చంద్రబాబును జాకీలు పెట్టి పైకి లేపే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు చేసే ప్రతి పనికి బాకాలు ఊదే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పరేటర్లు కాగిత బున్ని, గాజుల భగవాన్, మహ్మద్ రఫీ, తిరుమలశెట్టి వర ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుతూ అభివృద్ధి దిశగా ఏపీ

**మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటోడ్రైవర్లకు రూ.4.08కోట్లు : ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడి**





**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ, పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపిస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మైలవరంలో శనివారం నిర్వహించిన ర్యాలీకి ఆటో డ్రైవర్ల నుంచి అనుహ్యాస్పందన లభించింది. మైలవరంలోని బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కార్యాలయం (తెలుగుదేశం పార్టీ కార్యాలయం) నుంచి నూజివీడు డౌన్ సెంటర్ వరకు రెండు కిలోమీటర్లకు పైగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆటోవాలాలతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వయంగా ఆటో నడిపి అందరినీ ఉత్సాహపరిచారు. అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు అనంతపురం సభలో ప్రకటించిన విధంగా 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులైన డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున నేరుగా రూ.436 కోట్లు జమ చేశారు. గత ప్రభుత్వంతో పోల్చితే 50 శాతం ఎక్కువ ఆర్థిక సహాయం అందజేశారు. లబ్ధిదారుల సంఖ్య కూడా 30 వేల వరకు పెరిగింది. ఈ పథకం మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోకుండా వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.భారీ గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుతో వాహనదారులకు ఉపశమనం కలిగింది. ముఖ్యంగా, రాష్ట్రంలోని రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి డ్రైవర్లకు గుంతల రోడ్ల సమస్య నుండి విముక్తి కలిగింది. ఏ ఒక్క అర్హుడూ మినహాయింపు కాకుండా ప్రతి డ్రైవర్ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం చేరేలా ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను, వాట్సాప్ ఆధారిత గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్ను ఏర్పాటు చేసింది.' అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు.

**రహదారుల అభివృద్ధికి చర్యలు**

నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. వర్షాల వల్ల మైలవరం-నూజివీడు రోడ్డు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందన్నారు. మరికొన్ని రోజుల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. అలానే కందులపాడు-గణపవరం రోడ్డు, హెచ్. ముత్యాలంపాడు వద్ద వంతెన నిర్మాణానికి, ఇంకా రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

**ట్రూ అప్ కాదు...ట్రూ డౌన్.**

సీఎం చంద్రబాబు విద్యుత్ చార్జీల విషయంలో మొదటిసారి ట్రూ డౌన్ చేపట్టారన్నారు. దీనివల్ల కరెంటు ఛార్జిలు తగుతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి తగ్గింపుతో వస్తువుల ధరలు, ప్రజలకు ఖర్చులు తగ్గినట్లు పేర్కొన్నారు. ఆదాయం పెంచుతూ అభివృద్ధి దిశగా ఏపీ.గత ప్రభుత్వం చేసిన అప్పులు తాలూకు వడ్డీలు కట్టుకుంటూ, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాలు కూడా సొమ్ము పెంచి అందజేస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్ సొమ్మును పెంచి ఇస్తున్నామన్నారు. దీనివల్ల నెలకు రూ.2,700 కోట్లు ఖర్చు అవుతున్నాయన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు చొప్పున అందజేశామన్నారు. అలాగే 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.270 కోట్లు ఖర్చు అవుతుందన్నారు.మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటో డ్రైవర్లకు రూ.4,08,60,000లు విడుదల చేసినట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలంలో 586 మందికి రూ.87,90,000, ఇబ్రహీంపట్నం మండలంలోని 704 మందికి రూ.1,05,60,000లు, మైలవరం మండలంలో 355 మందికి రూ.53,25,000, రెడ్డిగూడెం మండలంలోని 327 మందికి రూ.49,05,000లు, విజయవాడ రూరల్ మండలంలోని 752 మందికి రూ.1,12,80,000లు విడుదల చేశారు.కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ఆటోవాలాల హర్షం.ఈ సందర్భంగా ఆటో కార్మికులు సీఎం చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకుండానే తమ అవస్థలు అర్థం చేసుకున్న ప్రభుత్వం దసరా సందర్భంగా ఆర్థిక చేయూత నివ్వడం పట్ల ఆటో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి సేవలో ఐడీసీ డైరెక్టర్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కేంద్రంలో బిసి కాలనీలో స్థానిక యువత కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని కమీటి సభ్యుల ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీటీ సభ్యులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న ఆక్వా ఫ్యాక్టరీని సందర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉరుటూరు గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న జి ఎస్ ఆర్ ఆక్వా ఫ్యాక్టరీని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయడం ద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో ఈ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తోందన్నారు. ఫ్యాక్టరీ ఎండి జి.సుమన్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వర రావు, పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్య





**పామర్రు మేజర్ న్యూస్ :** లైంగిక వేధింపులను భరించలేక ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని కొమరవోలు గ్రామంలో చోటుచేసుకుంది. పామర్రు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ అందించిన వివరాల ప్రకారం కొమరవోలు గ్రామానికి చెందిన మేడపాటి ప్రవీణ్ రాజు భార్య వసంత(24) ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన మెరుగుమాల పవన్ అనే వ్యక్తి ఆమెను లైంగిక వేధింపులకు గురి చేస్తుండటంతో శుక్రవారం ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల 15 నిమిషాలకు మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతురాలి భర్త మేడపాటి ప్రవీణ్ రాజు భారతీయ జనతా పార్టీ పామర్రు మండలం జనరల్ సెక్రటరీగా ఉన్నారు.

## పౌష్టికాహార మహోత్సవాలలో భాగంగా అవగాహన



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పౌష్టికాహార మహోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని దూళ్ళవానిగూడెం అంగన్వాడి కేంద్రంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అందించాల్సిన పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తో పాటు తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాల్లో లభించే ఆకుకూరల వంటి వాటిని వినియోగించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై కృతజ్ఞతా ర్యాలీ




**నాగాయలంక మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో దివి వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, దివి సీమ ప్రాంత రైతు సంఘాల రైతుల ఆధ్వర్యంలో సూపర్ జివిస్టి 2.0పై కృతజ్ఞతర్యాలీ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కన్వీనర్ కనపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్(రాజా బాబు) విచ్చేసి నాగాయలంక మండలంలోని ట్రాక్టర్స్ యజమానులు 35 ట్రాక్టర్లతో ర్యాలీగా విచ్చేశారు. షిరిడి సాయి బాబా దేవస్థానం వద్ద నుండి ప్రధాన వీధుల నుండి కాలినడకన నడుచుకుంటూ, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించుతూ, ప్రతి వ్యాపార సముదాయాల వద్ద వ్యాపారస్తులు తగ్గిన దరలను షాపు వద్ద రేట్లు తప్పుని సరిగా ఉంచ వలెనని తెలియ పర్చుతూ ర్యాలీ నిర్వహించారు. కలిసి ఉంటే కలదు సుఖం అంటూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలందరూ కలిసి రాబోయే రోజులలో ఒక మాట మీద ఉండి నిరంతరం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ కి, మద్దతుగా ఉండాలని భవిష్యత్తులో ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని రైతు సోదరులతో మహిళా మణులతో కలిసి మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని కూటమిప్రభుత్వం, ఆధ్వర్యంలో సామాన్య ప్రజలకు జివిస్టి 2.0 గా తగ్గించి ప్రయోజనాలు చేకూర్చిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపినారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతులకు వ్యవసాయ ఖర్చు తగ్గించేందుకు రైతులకు అవసరమైన ట్రాక్టర్లు వ్యవసాయ పరికరాలపై జివిస్టిని గణనీయంగా తగ్గించింది అనితెలియజేశారు. శ్రీ శక్తి పథకం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తల్లికి వందనం ఏడాదికి మహిళలకు మూడు వంటగ్యాసు సిలిండర్ల పంపిణీ వంటి పథకాలతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల విషయంపై అమిత వేగముతో దూసుకుని వెళుతుందని వివరించి నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి,పెను మూడి.సాయిబాబు కమర్షియల్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, స్వరూపా రాణి స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు,పైడి పాముల.కృష్ణకుమారి బోలెం.నాగమణి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శ్యామల, జయప్రద నాగాయలంక మండల తాసిల్దార్, సి హెచ్. వీరాంజనేయ ప్రసాద్ దివి మార్కెటింగ్ యార్డ్,చైర్మన్,కొల్లూరు వెంకటేశ్వరరావు. ఉప్పల.ప్రసాద్ మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ మండవ. బాలవర్ధిన రావు కొక్కిలి గడ్డ.శివానంద రావు మాజీ మార్కెటింగ్ యాడ్ చైర్మన్/తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ తుంగల.కోటేశ్వరరావు రేమాల బాబురావు, మెండు లక్ష్మణరావు, తలశిల వెంకట నరసింహారావు మండలి. ఉదయ భాస్కర్ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి.బోస్ ప్రముఖ వ్యాపారస్తులు ఉప్పల భూపాల్ చౌదరి బోగాది.సతీష్ తలశిల.శివశంకర్ తలశిల శివరా మకృష్ణ తలశిల రామకృష్ణ (చౌదరి మాస్టర్) రిటైర్ ఎంఈఓ, డిసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, దివిసీమ ప్రాంత రైతు సోదరులు కూటమి ప్రభుత్వ నాయకులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పేద, మధ్య తరగతి వర్గాలకు ముందుగానే దీపావళి అందించిన కేంద్రం



**పామర్రు మేజర్ న్యూస్ :** కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో భారతదేశంలో గల పేద, మధ్య తరగతి వర్గాలకు ముందుగానే దీపావళి పండుగను అందించినట్లు ఉందని భారతీయ జనతా పార్టీ పామర్రు మండల అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ కూటమి సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు "సూపర్ సిక్స్ సూపర్ సేవింగ్స్" అనే కార్యక్రమాన్ని యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ప్రతి ఒక్క గ్రామంలో ఈ జీఎస్టీ సమావేశాలు నిర్వహించవలసినదిగా గ్రామపంచాయతీ లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. అయితే ఈ కార్యక్రమం కొన్ని గ్రామ ప్రాంతాలలో నత్తనడక నడుస్తోందన్నారు. ఏవైతే ధరలు తగ్గినాయో వాటి గురించి ప్రజలకు తెలియజేయాల్సినటువంటి బాధ్యత ఉద్యోగులకు అప్పగించినప్పుడు వాళ్లు దాన్ని సక్రమంగా చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేరు తీసుకు రావలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రకటించే పథకాలను ప్రతి ఒక్క గ్రామ పౌరుడికి అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ఏదైతే న్యాయం చేయాలి, భారం తగ్గించాలి అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచన చేశారో సంకల్పం జీఎస్టీ తగ్గింపు ద్వారా నెరవేరుతోందన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ తో పాటు మండల కమిటీ సభ్యులు ఎస్.రాజేంద్రప్రసాద్, దేవరాజు, మీడియా కన్వీనర్ ఎ.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అవినాష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండిపర్రు శివారు దేవానందపురంలో కత్తుల అవినాష్ ఇటీవల మరణించగా వారి గృహంనకు వెళ్ళి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూకారపు వీరాంజనేయులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామర్రు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్ల సేవలో..

### కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని పామర్రులో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం ప్రారంభించారు. పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ పరిధిలో 1559 మంది లబ్ధిదారులకు 2.33 కోట్ల రూపాయల ఆర్థిక ప్రయోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో హామీ ఇవ్వనప్పటికీ స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని 15 వేల రూపాయల వంతున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఆటో, క్యాబ్, టాక్సీ డ్రైవర్లకు ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర గౌడ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఉయ్యూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఆయేషా ఉస్మాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, పామర్రు మార్కెట్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముదునూరు శివకృష్ణ, మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి శివరామ ప్రసాద్ యాదవ్, డి ఎల్ డి ఓ రాజేష్, ఎండిఓ కె.జ్యోతి లతోపాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. సభా కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కుమార్ రాజా నాయకులతో కలిసి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీగా సభ ప్రాంగణం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు వెళ్లారు. ఎన్టీఆర్ సర్కిల్ లో ఆటో డ్రైవర్లతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తొలుత ఆటో డ్రైవర్ల సేవలో గోడ పత్రికలను ఎమ్మెల్యే కుమార్ రాజా, ఆటో డ్రైవర్ కొండపల్లి సీతారామయ్య చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.

# అవినీతిపై రాజీలేని పోరు... భూ ఆక్రమణలు సహించేదిలేదు

## ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలో అవినీతి రహితంగా పాలన సాగిస్తున్నామని, అవినీతిని ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శనివారం ఉదయం గన్నవరంలో అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ.. అవినీతికి, అక్రమాలకు ఆలవాలమైన గన్నవరంలో పరిస్థితిని పూర్తిగా మార్చి అవినీతి రహితంగా, శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, లేఅవుట్లోని కామన్ సైట్లు సైతం ఆక్రమణల పాలయ్యాయని ఈ ఆక్రమణల నిగ్గు తేల్చేందుకు అధికారులతో కమిటీలు నియమించినట్లు చెప్పారు. రాజకీయాలకతీతంగా ఆక్రమణలను విడగొట్టి ప్రభుత్వ భూములు కాపాడతామని హామీ ఇచ్చారు. గత 11 ఏళ్లుగా గన్నవరంలో చెరువుల మట్టిని అమ్ముకొని అక్రమార్కులు కోట్లు గడించారని 11 ఏళ్ల తర్వాత మట్టిని రైతులకు, ఇళ్ళు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇచ్చామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 15 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అధికారంలో ఉన్నా, లేకున్నా, ఎనిమిదేళ్లుగా గన్నవరంలోనే ఉంటున్నామని తనను ఆదరించి అక్కున చేర్చుకున్న గన్నవరం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనని ప్రోత్సహిస్తూ,



నియోజకవర్గంలో ఎస్సీజెడ్ లకు రూ.29 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు. తనకి ఏ బాధ్యతలు అప్పగించినా సొంత కంపెనీలా భావించి కష్టపడి పనిచేస్తానని తాను చైర్మన్‌గా పనిచేసిన 13 నెలల కాలంలో కేడీసీసీ టర్నోవర్ రూ.8వేల కోట్లకు పెంచటంతో పాటు లాభాలను రూ. 15 కోట్లకు చేర్చటాన్ని ఉదహరించారు. అధికారులు, ప్రజలు అందరి సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. తాను గన్నవరం లోనే ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహంతో ఇక్కడే రాజకీయం చేస్తానని మరోసారి స్పష్టం చేశారు.

# ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట,అక్టోబర్ 04, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) విశిష్ట అతిథి గా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికై కట్టుబడి ఉందని దానికి నిదర్శనమే ఈ ఆటో డ్రైవర్ల సేవ లాంటి పథకమని ఆటో డ్రైవర్లు ఎండ వాన లెక్కచేయకుండా తిరుగుతూ వారి జీవితాలను ఎంతోకొంత నిలబెట్టాలని ప్రయత్నం చేస్తూ చాలామంది డ్రైవర్లు గానే స్థిరపడిపోయారని వారికి అండగా ఉండాలని సదుద్దేశంతో ఆటో డ్రైవర్లకు సేవతో అనే కార్యక్రమం చేపట్టి ఈరోజు సుమారు 436 కోట్లు డ్రైవర్ మిత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈరోజు చెల్లించిందని జగ్గయ్యపేట నియోజకవర్గం లో 2002 మందికి గాను 3 కోట్ల 30 వేల రూపాయలు శనివారం లబ్ది చేకూరిందని చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలలో అన్ని పథకాలు ప్రజలకు చేరువయ్యాయని ముందు ముందు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమంతో పాటుగా అమరావతిని అన్ని విధాల అభివృద్ధి మార్గంలో నడిపించడానికి టెండర్లు పిలిచి పనులు వేగవంతంగా చేస్తున్నారని మన రాజధాని అమరావతి కూడా త్వరలోనే పూర్తికాబోతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వేరే రాష్ట్రానికి తరలి వెళ్లకుండా అమరావతిలోనే ఉద్యోగ కల్పన చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, మండల నాయకులు జగ్గయ్యపేట మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జగ్గయ్యపేట సబ్ జైలు ను సందర్శించిన కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి

**జగ్గయ్యపేట, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలో సబ్ జైళ్ల నిర్వహణ తనిఖీలలో భాగంగా శనివారం కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి జగ్గయ్యపేట సబ్ జైలును సందర్శించారు.సంబంధిత సిబ్బంది నుండి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు నిర్మాణ దశలో వున్న జగ్గయ్యపేట సబ్ కోర్ట్ దస్త్రంపై హైకోర్టు వారు త్వరితగతిన ఉత్తర్వులు వెలువరించుటకు తగిన చర్యలు తీసుకోనవలసినదిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.వి. రామకృష్ణయ్య, జగ్గయ్యపేట న్యాయమూర్తి ఏ.హిమబిందు, న్యాయవాదులు దాసరి నాగేశ్వరావు, ఎం. వీరాంజనేయులు, శోభా తొరనే, ప్రతాప్ రెడ్డి, మన్నెం మురళి, నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ జన్మదిన వేడుకలు



**గన్నవరం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వెంకట్రావ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కోసి, మిఠాయిలు పంచి పండుగలా జరిపారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో యార్లగడ్డ అభిమానులు, టిడిపి నాయకులు యార్లగడ్డ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగిన కార్యక్రమం లో 50 కేజీల కేకును తమ అభిమాన నాయకులు యార్లగడ్డతో కోయించి పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి జన్మదిన వేడుకలు జరిపారు.

నియోజవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, అధికా రులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై యార్లగడ్డ కు పుష్పగుచ్చలందించి, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ అభిమానులు 5వేల మందికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ల చిన్న రామారావు, కోటగిరి వరప్రసాద్, దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, బచ్చుల బోస్, ఆవిర్నేని భవాని శంకర్, కొల్లా ఆనంద్, చిరుమామిళ్ల సూర్యం, పొలడుగు నాని, పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కొమ్మారెడ్డి రాజేష్, మున్నంగి బాబురావు, మూల్పూరి సాయి కళ్యాణి, మేదేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ ఆంజనేయస్వామి గుడి వద్ద టిడిపి నాయకులు కేక్ కట్ చేసి జనహృదయ నేత యార్లగడ్డ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, అట్లూరి శీను, చింతల వెంకట శివ అప్పారావు, గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, చలసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు. యార్లగడ్డ పుట్టినరోజు సందర్భంగా దసరా ఉత్సవాల సేవా కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో నూజివీడు రైల్వే స్టేషన్ వద్ద పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ, నల్లగంచు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బాపులపాడు మండలం ఓగిరాల గ్రామంలో కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఇంకా పలు గ్రామాల్లో వెంకట్రావ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.

## నూతన ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ -2025 ద్వారా నియామక పత్రాలు పొందిన కృష్ణా జిల్లాకు చెందిన 945 మంది నూతన ఉపాధ్యాయులకు పామర్రులోని ప్రగతి కోచింగ్ సెంటర్‌లో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం పరిశీలించారు. కొత్తగా నియమించబడిన ఉపాధ్యాయులను ఉద్దేశించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా మీరు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగాలను త్వరితగతిన పూర్తిచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పేర్కొన్నారు. విద్యార్థులను సమాజంలో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది మీ భుజస్కందాలపై ఉందనే విషయం మరువరాదన్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు బోధిస్తున్న తీరును గూర్చి విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే కుమార్ రాజాకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ సనకా పూర్ణచంద్రరావు, అంగలూరు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె. లక్ష్మీనారాయణ, డైట్ అధ్యాపకులు శివపార్వతి, పి.లలిత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 7న కరపత్రాలు విడుదల



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్‌లో జరగనున్న నిరసన కార్యక్రమం కరపత్రాలను మొవ్వ పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి శివ కోటేశ్వరరావు శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా వున్నం శ్రీనివాసరావు

### మండల రైతు విభాగం అధ్యక్షులుగా పిడికిటి కోటేశ్వరరావు నియామకం



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** మండలంలో అనిగండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షులుగా వున్నం శ్రీనివాసరావు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెనుగంచిప్రోలు మండల రైతు విభాగం అధ్యక్షులుగా పిడికిటి కోటేశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం రాత్రి అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ బోశెట్టి జ్యోతి బ్రహ్మం నివాసంలో పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు అధ్యక్షతన వైయస్ఆర్ సీపీ గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే వెన్నుముక అని, వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. నూతనంగా పదవులు పొందిన వారు పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి నంబూరి రవి, జిల్లా ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి కనకపూడి భాస్కరరావు, జిల్లా ఐటి వింగ్ ప్రధాన కార్యదర్శి షేక్ లతీఫ్ పాషా, నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, స్థానిక నాయకులు వూట్ల లక్ష్మయ్య, గింజుపల్లి వెంకట రామయ్య, గింజుపల్లి శ్రీనివాసరావు, గింజుపల్లి కోటేశ్వరరావు, వున్నం కోటేశ్వరరావు, కోలా రామారావు, గరిడి హనుమంతరావు, ఉరుగుండ్ల గోవర్ధన్ రావు, సీతా వెంకటరమణ, కిలారు రవి, చెరుకుమల్లి శ్రీనివాసరావు, కోట రవి, మాగినేని గోపి, కంభంపాటి శ్రీనివాసరావు, కొమ్మకూరి వెంకటరత్నం, బోశెట్టి శ్రీనివాసరావు, షేక్ నబి, పాలది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రయోజనకరం

**ఖాకీ చొక్కా ధరించి ఆటో ర్యాలీ ప్రారంభించి, ఆటోలో ప్రయాణించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ద్వారా నియోజకవర్గంలో 1,302 మందికి రూ.1,95,35,000లు లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఖాకీ చొక్కా ధరించి గరల్స్ హైస్కూల్ వద్ద నుంచి రెవిన్యూ హాల్ వరకు చేపట్టిన ఆటో ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పెద్దసంఖ్యలో ఆటోలతో పురవీధుల్లో ర్యాలీ జరిగింది. అనంతరం రెవిన్యూ హాలులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు మేలు చేసేందుకు ప్రతి ఏటా రూ.15వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా అవనిగడ్డ మండలంలో 206మంది, నాగాయలంక మండలంలో 191మంది, మోపిదేవి మండలంలో 221మంది, కోడూరు మండలంలో 180మంది, చల్లపల్లి మండలంలో 269మంది, ఘంటసాల మండలంలో 235మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరినట్లు వివరించారు. నియోజకవర్గంలో పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో విస్తృతంగా సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని, తాజాగా ప్రధాన రహదారులపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లకు మరింత మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పేద వర్గాల జీవన వ్యయం తగ్గించేందుకు జీఎస్టీ తగ్గింపుతో పాటు, ఏటా మూడు సిలిండర్ల గ్యాస్ ఉచిత గ్యాస్, ప్రతి బిడ్డకు తల్లికి వందనం పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావు, ఎంపీపీ తుంగల సుమతి, రవాణా శాఖ అధికారి లోకనాథ ప్రసాద్, తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు, ఎంపీడీఓలు మరియాదేవీ, సుధా ప్రవీణ్, స్వర్ణభారతి, వెంగళరావు, ఆనందకుమారి, సీఐ యువకుమార్, సర్పంచులు కనగాల వెంకటేశ్వరరావు, దొప్పలపూడి గంగాభవాని, దిడ్ల జానకి రాంబాబు, డొక్కు నాగేశ్వరరావు, పైడిపాముల కృష్ణకుమారి, ఎంపిటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), మాలెంపాటి శ్రీనివాసరావు, బొప్పన భాను, దిడ్ల రాణి, పీఏసీఎస్ చైర్మన్లు మర్రె గంగయ్య, కోట సుబ్బారావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథప్రసాద్, కూటమి పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఆటో యూనియన్ల నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



**గన్నవరం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం గన్నవరంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసరపల్లి గ్రామం నుంచి గన్నవరం వరకు ఆటోడ్రైవర్లు ఆటోలతో ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే వెంకట్రావు ఆటో నడిపి డ్రైవర్లను, కార్యకర్తలు ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా గన్నవరం నియోజకవర్గంలోని ఈ పథకం లబ్ధిదారులైన 2,470 మంది ఆటోడ్రైవర్లకు రూ. 3.70 కోట్ల చెక్ ను ఎమ్మెల్యే చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని ఈ పథకం వల్ల ఆటోడ్రైవర్లకు కలిగిన ఇబ్బందిని గుర్తించి వారిని ఆదుకునేందుకు సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఎకౌంట్లో జమ చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.9 లక్షల మంది లబ్ధిదారులకు రూ.436 కోట్లు డ్రైవర్ అకౌంట్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వీటికి నిధుల కోసం సంపద సృష్టిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతు నివ్వాలని కోరారు. అమరావతి నిర్మాణాన్ని వేగావంతం చేయటంతోపాటు వచ్చే ఏడాది చివరికి పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గంను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ ఎమ్మెల్యే వెంకట్రావు చెప్పారు. తాను చేస్తున్న ఈ ప్రయత్నానికి నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# చేతులు కలిపి... ప్రాణం నిలిపి..

**అపస్మారక స్థితిలో ఉన్న మహిళకు ప్రాణం పోసిన ఎన్టీఆర్ జిల్లా ఉన్నతాధికారులు**

**స్వయంగా వెళ్లి అంబులెన్స్ ను తీసుకువచ్చిన నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు**

**కుప్పకూలిన మహిళకు సపర్యలు చేసిన డీసీపీ కేజీవి సరిత**

**నాడి కొట్టుకోవడం లేదని గ్రహించి తక్షణ చికిత్స చేసి ప్రాణం నిలిపిన డిఎంహెచ్వో డాక్టర్ సుహాసిని**

**ఆసుపత్రిలో కోలుకుంటున్న బాధితురాలు**





**విజయవాడ మేజర్ న్యూస్ :** వైద్య, పోలీస్ శాఖల ఉన్నతాధికారుల సత్వర స్పందనతో ఓ మహిళ ప్రాణాలు నిలిచాయి. హోదాలను పక్కనపెట్టి బాధితురాలి కాళ్ళను పట్టుకొని చేసిన చికిత్స ఆమెకు పునర్జన్మను ప్రసాదించింది. ముఖ్యమంత్రి పాల్గొన్న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం సభలో జరిగిన ఈ సంఘటన అధికారుల సేవా దృక్పథానికి సజీవ తార్కాణంగా నిలుస్తోంది. విజయవాడ వాంబే కాలనీ ఏఎస్ నగర్ కు చెందిన గట్టి నాగజ్యోతి శనివారం జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" సభకు హాజరైంది. శాశ్వత మానసిక వైకల్యం (మెంటల్ రిటార్డేషన్) ఉన్న తన ఐదు సంవత్సరాల కుమార్తెకు ప్రభుత్వ సాయం కోసం వచ్చిన ఆమె ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. ఆమెను గమనించిన విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్వయంగా వెళ్లి అంబులెన్స్ ను తీసుకువచ్చారు. అక్కడే ఉన్న పోలీస్ డిప్యూటీ కమిషనర్ కేజీవి సరిత ఆమెను ఒడిసి పట్టుకున్నారు. తన కాళ్ళను చాపి చేతులతో రాపిడి కలగజేశారు. దీన్ని గమనించిన ఎన్టీఆర్ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ సుహాసిని హుటాహుటిన బాధితురాలి వద్దకు వచ్చారు. నాగజ్యోతి నాడి కొట్టుకోవడం లేదని, పరిస్థితి విషమంగా ఉందని గ్రహించారు. బాధితురాలు సెరిబ్రల్ ఎనాక్సియా (మెదడుకు ఆక్సిజన్ అందకపోవటం) కు గురైందని గుర్తించి తక్షణం ఆమె కాళ్ళను తన భుజంపై ఉంచుకొని మెదడుకు రక్తప్రసరణ జరిగేలా చేశారు. ఈ చర్య వల్ల బాధితురాలి లో నాడీ స్పందనలు మొదలయ్యాయి. వెంటనే ఆమెను అంబులెన్సులో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నాగజ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. నాగజ్యోతికి పునర్జన్మ ప్రసాదించిన ఉన్నతాధికారులను ప్రజలు, అధికారులు ప్రశంసిస్తున్నారు. శాశ్వత మానసిక వైకల్యం ఉన్న తన ఐదేళ్ల చిన్నారిని ప్రభుత్వం ఆదుకోవాలని నాగజ్యోతి కోరుతున్నారు.



## అమరావతి కోచ్ బిల్డర్స్‌లో వైభవంగా దసరా ఉత్సవాలు

**అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్**

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆటోనగర్ అమరావతి కోచ్ బిల్డర్స్ లో విజయదశమి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నిర్వాహకుల ఆహ్వాన మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఎంపీకి సాలువా కప్పి సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. అనంతరం ఆటో మొబైల్ యూనియన్స్ అసోసియేషన్ నాయకులు,కార్మికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమరావతి కోచ్ బిల్డర్స్ అధినేత మేడిశెట్టి విజయ కుమార్, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, టైర్స్ అసోసియేషన్, పెయింటర్ అసోసియేషన్ సభ్యులు కోడూరు ఆంజనేయులు, అబ్దుల్ మతిన్, బత్తుల దుర్గరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆటో డ్రైవర్ల సేవలో" మహా కార్యక్రమానికి హాజరుకానున్న జగ్గయ్యపేట నియోజకవర్గం ఆటో డ్రైవర్లు, వాహన మిత్రులు తరలి వెళ్తున్న బస్సులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మన సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి సేవలు గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ప్రతి డ్రైవర్ కుటుంబానికి బలంగా నిలుస్తాయి. జగ్గయ్యపేట నుండి విజయవాడకు వెళ్తున్న ప్రతి వాహన మిత్రునికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వాహన మిత్ర సంఘ ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత రక్త పరీక్షలు



**గన్నవరం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గన్నవరం పట్టణంలో స్థానిక నాయకత్వం సహకారంతో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రాంతాల పేద ప్రజలకు గన్నవరం ప్రభుత్వ దవాఖాన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు, ఆసుపత్రి డైరెక్టర్లు, వైద్యాధికారులు పాల్గొని ప్రజలకు అవసరమైన వైద్య సూచనలు అందజేశారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999